క్లుప్తంగా

తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ 74.56 శాతం పోలింగ్



పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

రామచంద్రపురం: నియోజకవర్గంలో తొలిరోజున పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 74.56 శాతం పోలయ్యాయి. రిటర్నింగ్ అధికారి ఎస్.సుధాసాగర్ నేతృత్వంలో ఎన్నికల అధికారులు స్థానిక వీఎస్ఎం డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 1368 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లుండగా ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ మొదలైంది. ఉదయం 9 గంటల సమయానికి 257, 11 గంటలకు 385, ఒంటి గంటకు 618, 3 గంటలకు 693, 5 గంటలకు 951, 6 గంటలకు 1020 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. కాగా మొత్తంగా 74.56 శాతం ఓట్లు పోలయినట్టు ఆర్వో సుధాసాగర్ వెల్లడించారు.

ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పట్టణంలోని వీఎస్ఎం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు.

చలివేంద్రం ప్రారంభం

మండపేట: కేశవరంలో కుర్రా నాగభూషణం జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలిరోజు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుపాకుల ప్రసన్నకుమార్, గ్రామస్తులు కూసు దొరజీ, బందెల సాయిరామ్, ప్రసాద్, తిరపయ్య, చంటి, సత్తిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

రామచంద్రపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని దళిత బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మద్దా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని బంగ్లాతోట లెప్పర్సి కాలనీలో వృద్ధులకు, వితంతువులకు సుమారు 150 మందికి చీరలు పంపిణీ చేశారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత నాయకుడు మెల్లం హరినారాయణ, బీసీ నాయకుడు దొంగా శ్రీనివాసరావు పాస్టర్ జీఎస్ రాజు, ఏ రాజు, గంగరాజు, రాజు, అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాహం



రేకుల షెడ్డు దాత చిన్నాను అభినందిస్తున్న భక్తులు

కపిలేశ్వరపురం: అంగరలోని గోపాలకృష్ణ స్వామి తృతీయ ప్రతిష్ఠ ఏకాహ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద రేకుల షెడ్డు నిర్మించిన దాత మండపేటకు చెందిన బిక్కన సత్యనారాయణ (చిన్నా)ను నిర్వాహకులు సత్కరించారు. యాదవ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా మహిళా భక్తులు గీతాపారాయణం చేశారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏపీపీ నెక్కంటి బాలకృష్ణ, భక్తులు స్వామిని దర్శించుకుని స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈత సరదాలపై అప్రమత్తంగా ఉండాలి

కె.గంగవరం: వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉల్లాసం కోసం పంట కాలువలు, చెరువులు, గోదావరిలో ఈతకు దిగడం ప్రమాదకర మని రామచంద్రపురం సీఐ పి.దొరరాజు హెచ్చరించారు. మండల కేంద్రమైన కె.గంగవరం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వేసవి సెలవుల్లో పట్టణాల్లో ఉండే యువత సొంత ఊళ్లకు రావడం, అలాగే బంధువుల ఇంటికి వెళ్లడం సర్వ సాధారణమన్నారు. ఇలా వచ్చిన యువత సరదా కోసం తెలియని చోట పంట కాలువలు, చెరువులు, గోదావరిలో ఈతకు దిగుతున్నారన్నారు. ఇటీవల కపిలేశ్వరపురం, ఆలమూరు మండలాల్లో సరదా కోసం ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతి చెందారన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈతకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వేసవిలో ఇంటి బయట నిద్రించే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని దొంగలు దోచుకునే అవకాశం ఉందన్నారు.

లంక గ్రామాల్లో వేగుళ్ల ప్రచారం

కపిలేశ్వరపురం: మండలంలోని అద్దంకివారి లంక, నారాయణలంక గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, నాయకులు పువ్వల చిట్టిబాబు, నాతి గవరయ్య పాల్గొన్నారు.

ఓటర్ల లెక్క పక్కా..



ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

- సార్వత్రిక ఎన్నికల తుది జాబితా విడుదల
- జనవరి 25 జాబితా ప్రకారం క్లస్టర్ పరిధిలో 4,17,792 మంది ఓటర్లు
- ప్రస్తుతం తుది జాబితా ప్రకారం 4,23,616 ఓటర్లు
- మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో వ్యత్యాసం 5,824

రాయవరం: ఓటర్ల లెక్క పక్కాగా తేలింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఈ ఏడాది జనవరి 25న ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. అయితే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ వరకూ ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో ఆయా నియోజకవర్గాల నుంచి కొత్తగా ఓటర్ల నమోదు, ఇతర జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చిన వారు ఓటరుగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి 22 తుది జాబితా ప్రకారం రామచంద్రపురం నియోజకవర్గంలో 2,00,147, మండపేట నియోజకవర్గంలో 2,17,645 మంది ఓటర్లు ఉన్నట్లు లెక్కల తేల్చారు. ప్రస్తుతం విడుదల చేసిన తుది జాబితా ప్రకారం రామచంద్రపురం నియోజకవర్గంలో 2,03,207 మంది, మండపేట నియోజకవర్గంలో 2,20,409 మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల విభాగం అధికారులు వెల్లడించారు. క్లస్టర్ పరిధిలో కొత్తగా 5,824 మంది ఓటర్లు పెరిగారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక చర్యలు

అధిక సంఖ్యలో ఓటర్లు నమోదయ్యేలా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జనాభా ప్రకారం చాలామంది యువత, వివిధ రంగాలకు చెందిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంది. దీనికి 'స్వీప్' ఏర్పాటు చేసి ఓటరుగా ఎలా నమోదు చేసుకోవాలో వివిధ ప్రాంతాల్లో ప్రచార జాబితాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో పాటుగా పట్టణాలు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ర్యాలీలు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదయ్యేలా చర్యలు తీసుకున్నారు.

పెరిగిన ఓట్లు

ఈ ఏడాది జనవరి 22న విడుదలైన తుది జాబితా నుంచి నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకూ ఎన్నికల సంఘం ఇచ్చిన అవకాశం ద్వారా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 5,824 మంది ఓటర్లు పెరిగారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 3,060 మంది, మండపేట నియోజకవర్గంలో 2,764 మంది ఓటర్లు పెరిగారు. రెండు నియోజకవర్గాల పరిధిలో 4,23,616 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై నియోజకవర్గ కేంద్రం పరిధిలోని అన్ని మండలాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాం. మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నాం. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కువ మంది పోలింగ్‌లో పాల్గొనాలి.

– ఎస్.సుధాసాగర్, రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రామచంద్రపురం నియోజకవర్గం

ఓటర్ల తుది జాబితా వివరాలు

రామచంద్రపురం నియోజకవర్గం				
మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
రామచంద్రపురం అర్బన్	17202	18556	--	35758
రామచంద్రపురం రూరల్	28829	29374	01	58204
కె.గంగవరం	26176	26119	--	52295
కాజులూరు	28475	28475	--	56950
మొత్తం	1,00,682	1,02,524	01	203207
మండపేట నియోజకవర్గం				
మండపేట అర్బన్	23149	25677	--	48826
మండపేటరూరల్	31303	33142	04	64449
రాయవరం	25872	27205	02	53079
కపిలేశ్వరపురం	26855	27200	--	54055
మొత్తం	107179	113224	06	220409

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్

కాజులూరు: మండల గ్రామాలలో పలు పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీల అసందర్భ కూటమి, వాటి విధి విధానాలతో విసిగిపోయిన కొందరు నాయకులు, కార్యకర్తలు కూటమిని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు, ఆర్యావటంకు చెందిన మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు బండి వీరవెంకటసత్యనారాయణ (అబ్బు) సుమారు 50 మంది కార్యకర్తలతో ఆదివారం వైఎస్సార్ సీపీలోనికి చేరగా, జగన్నాథగిరికి చెందిన టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మొకన రాంబాబు తన అనుచరులు సుమారు 50 మందితోనూ, శలపాకకు చెందిన బల్లా సత్యనారాయణ, ఆర్యావటానికి చెందిన బండి సూరిబాబు వారి అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరారు. రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పార్టీలోకి చేరిన కార్యకర్తలందరికీ సుముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గొల్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, ఆర్ఎంసీ డైరెక్టర్ ఎన్ ఈశ్వరరెడ్డి, పార్టీ నాయకులు రాయుడు లీలాశంకర్, పాలిక వీరబాబు, సత్తిబాబు, బీఎస్ఆర్‌మూర్తి, లోవరాజు పాల్గొన్నారు.

మాచవరంలో..



మాచవరంలో దళిత నాయకులతో వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, నేతలు

రాయవరం: మాచవరంలో పలువురు దళిత నేతలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరంతా వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన యడ్ల శ్రీను, దడాల సూరిబాబు, నాతి సాయి, నాతి వెంకన్న, సాదె కరుణకుమార్, చెర్లో వెంకట్రావు, దాసి వీర్రాజు, దడాల రంజిత్, గొల్లపల్లి వీర్రాజు, ఏలేటి లక్ష్మణకుమార్, గంటి సుదర్శనరావు తదితరులు పార్టీ నాయకులు ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి పృథ్వీరాజ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సబ్బెళ్ల కాశీఈశ్వరరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లిడి రామారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, పార్టీ నేతలు తాడి నారాయణరెడ్డి, కత్తుల అప్పారావు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వానికి పట్టం



కురకాళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న తోట త్రిమూర్తులు

- అభివృద్ధిలో మండపేట నియోజకవర్గాన్ని అగ్రగామిని చేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి త్రిమూర్తులు

రాయవరం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పేదలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి తెచ్చుకుందామని ఎమ్మెల్సీ, మండపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తోట త్రిమూర్తులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కురకాళ్లపల్లి, కూర్మాపురం గ్రామాల్లో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తేనే రాష్ట్రంలో పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందన్నారు. ప్రచారంలో తోట త్రిమూర్తులు వెంట జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, సర్పంచులు పిల్లి శారద, చౌటుపల్లి చక్రవేణి, ఉప సర్పంచ్ పితాని ప్రసాద్, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటలక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్ కురుపూడి శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు కందర్ప హనుమాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రాయుడు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు పిల్లి ప్రసాద్, వాసంశెట్టి సూర్యనారాయణ, పరంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ దళితుల పక్షపాతి

- 'తోట' విజయానికి దళితులంతా కృషి చేయాలి
- వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్



రాయవరంలో విలేకరులతో మాట్లాడుతున్న సురేష్‌కుమార్ తదితరులు

రాయవరం: మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విజయానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కూర్మాపురం, కురకాళ్లపల్లి, వెంటూరు, చెల్లూరు గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రార్థనామందిరాలకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మరోసారి ఆయన ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పిలిస్తే పలికే నాయకుడు, కష్టపడి పని చేసే వ్యక్తి తోట త్రిమూర్తులకు దళితులంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాయవరంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను దళితులు నేటికీ మర్చిపోలేదన్నారు. దళితులంటే చంద్రబాబుకు ఎప్పుడే చిన్నచూపేనన్నారు. టీడీపీ పాలన, వైఎస్సార్ సీపీ పాలనలో దళితులకు జరిగిన సంక్షేమాన్ని, మంచిని బేరీజు వేసుకుని, దళితులంతా మంచిగా ఆలోచనా చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి దళిత నేతలను అభినందించారు. కార్యక్రమంలో రాయవరం సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, వెంటూరు ఉప సర్పంచ్ నున్న ప్రదీప్ కుమార్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, దళిత నేతలు చుక్కా శేషు, సాదే రామ్మూర్తి, నీతిపూడి మధుబాబు, తవిటికి రత్నకుమార్, దార్ల సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంతో పల్లెల్లో ప్రచారం



కె.గంగవరం ప్రచారంలో పాల్గొన్న రాజానగరం పరిశీలకులు రాజశేఖర్ పార్టీ శ్రేణులు

కె.గంగవరం: రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్‌కు మద్దతుగా మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. నమూన బెలెట్‌తో ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబాలకు జగనన్న హయాంలో జరిగిన మేలును వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇప్పటికే శుక్ర, శని, ఆదివారాల్లో మండల వ్యాప్తంగా 230 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు అందించారు. కాగా వారు కూడా ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో జరిగిన ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాజానగరం పరిశీలకులు వట్టికూటి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సూర్యప్రకాష్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన జరుగుతుందని, దానికి సిద్ధంగా రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. సర్పంచ్ కోటి వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు ఈదర రమేష్, వల్లూ శ్రీను, మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్‌కు నీరాజనం



వెంకటాయపాలెంలో సూర్యప్రకాశ్‌కు గజమాలతో స్వాగతం పలుకున్న గ్రామస్తులు

- వెంకటాయపాలెంలో ఎన్నికల ప్రచారం
- గజమాలతో సత్కరించిన గ్రామస్తులు

రామచంద్రపురం రూరల్: వెంకటాయపాలెంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు జనం అడుగడుగునా నీరాజనం పట్టారు. గ్రామంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వగ్రామం కావడం, ఆయన పూర్తి స్థాయిలో సూర్యప్రకాశ్ విజయం కోసం వెన్నంటి ఉండి మద్దతు ఇస్తుండడంతో ప్రచార ర్యాలీ ముందుకు సాగింది. ఈ ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నాయి. గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి, ఉప సర్పంచ్ గంధం బుజ్జి, ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, మాజీ సర్పంచ్ కొప్పిశెట్టి శ్రీలక్ష్మి, మాజీ ఎంపీటీసీ దడాల రవికుమార్, సచివాలయ కన్వీనర్ యనమదల గోవిందరాజు తదితరులు స్వాగతం పలికారు. శ్యామ్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, సర్పంచ్‌లు పిల్లి సూర్యప్రకాశరావు, అనిశెట్టి రామకృష్ణ, కట్టా గోవిందు ఎంపీటీసీలు గుత్తుల అచ్యుతవేణి, తుమ్మూరి సుబ్బలక్ష్మి, పార్టీ నాయకులు వట్టికూటి సూర్యచంద్రరాజశేఖర్, బోనం శ్రీనివాసు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



గొల్లపాలెంలో సూర్యప్రకాశ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బోస్ కుటుంబ సభ్యులు

కాజులూరు: రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం మరింత జోరందుకుంది. ఒక పక్క ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) పిల్లి సుబాష్ చంద్రబోస్ జగనన్న పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మరోపక్క సూర్యప్రకాశ్ భార్య దివ్య, ఎంపీ పిల్లి సుబాష్ చంద్రబోస్ పెద్ద కోడలు పిల్లి స్వాతి, కుమార్తె అరుణ ఇంటింటా పర్యటిస్తున్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఆదివారం గొల్లపాలెంలోని మెయిన్‌రోడ్, కొత్తపేట, మత్స్యకార కాలనీ, అరుందతిపేట, వెలమలపేట, సాయిబాబాకాలనీ, ధనలక్ష్మీపేటలలో ఎంపీ పిల్లి సుబాష్‌చంద్రబోస్ పెద్దకోడలు పిల్లి స్వాతి, కుమార్తె అరుణ ఇంటింటా పర్యటించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, ఎంపీటీసీ జొన్నకూటి పద్మజా, పార్టీ నాయకులు పెంకే బీమన్న, పెంకే విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మేడిశెట్టి వెంకటరమణమ్మ, సత్తిబాబు, దంగేటి వెంకన్న, టేకుమూడి దుర్గారావు, నిమ్మితి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచార హోరు



అంగర గ్రామంలో ఫ్యాన్ గుర్తుతో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభిమాని శ్రీను

కపిలేశ్వరపురం: మండలంలోని 19 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం హోరెత్తిస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇప్పటికే నాలుగైదు సార్లు గ్రామాలను చుట్టేశారు. మరో ఐదు రోజులు మాత్రమే ఎన్నికల ప్రచారానికి సమయం ఉండడంతో అభ్యర్థులు ప్రచార రథాలపై ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నారు. ప్రచార రథం వెనుక అభ్యర్థుల అభిమానులు వారి వారి ప్రత్యేకతను చాటుకుంటూ విశేషంగా ఆకట్టుకుంటున్నారు. పడమర ఖండ్రికకు చెందిన పాలింగి శ్రీను తన మోటారు బైక్‌కు ఫ్యాన్ గుర్తును అమర్చుకుని ప్రతి రోజూ ప్రచారంలో పాల్గొంటున్నారు. మహిళలు అభ్యర్థులకు హారతి పడుతున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా వైఎస్సార్ సీపీ అభ్యర్థులు వెంట ప్రజలు అడుగులో అడుగు వేస్తున్నారు.

హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్‌దే

మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి



జగనన్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న పార్టీ నాయకులు



ఈవీఎం నమూనాలను చూపిస్తున్న పార్టీ నాయకులు

మండపేట: రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నూటికి 99 శాతం అమలు చేసిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి స్పష్టం చేశారు. ఎన్నికలకు మరో వారం రోజులే గడవు ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తోట త్రిమూర్తులు అభిమానులు ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. ఈసందర్భంగా దుర్గారాణి మాట్లాడుతూ తోట త్రిమూర్తులుకు గెలుపే లక్ష్యంగా సర్వశక్తులు ఒడ్డుతున్నాయన్నారు. ప్రతి పక్ష పార్టీ నాయకులు విమర్శలను, తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు, కొత్తగా విడుదల చేసిన మేనిఫెస్టో పథకాలను విస్తృతంగా తీసుకువెళ్తున్నారు. మరో పక్క సోషల్ మీడియాలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తమ దైన శైలిలో స్పందిస్తున్నారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని, తోట త్రిమూర్తులను గెలిపించుకుంటే మండపేట నియోజకవర్గం అభివృద్ధి రెండింతలు అవుతుందంటూ ప్రచారం సాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్ని పురస్కరించుకుని ఆదివారం చైర్‌పర్సన్ దుర్గారాణి, పార్టీ రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ ఒకటో వార్డులో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్‌ను వెంటబెట్టుకుని వీరభద్రపురంలో పర్యటించారు. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాపాక వరప్రసాదరావుల విజయమే లక్ష్యంగా వార్డులో ప్రచారం నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పని చేసే నాయకుడు తోట త్రిమూర్తులును గెలిపించుకుంటే అందరి సమస్యలు పరిష్కారమవుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, పార్టీ నాయకులు పేపర్తి సత్యానారాయణ(సాంబు), బాబి, కొడమంచిలి భాస్కరరావు, లేగా వెంకన్న, దాసరి సత్యానారాయణ, సంగుల శ్రీను, సాధనాల శివభగవాన్, అధికారి శ్రీనివాస్, దుగ్గిరాల రాంబాబు, రెడ్డి రత్తయ్య, కోనాల చంద్రబోస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీతానగరంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ

మండలంలోని ఏడిద సీతానగరంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభుత్వం ఇప్పటి దాకా ప్రజలకు చేర వేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గ్రామ సర్పంచ్ వరదా చక్రవర్తి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులుకు అఖండ మెజారిటీతో గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కాల రాంబాబు, సచివాలయం కన్వీనర్ రావూరి చిన్నకాపు, వార్డు సభ్యుడు ఆకుల శ్రీను, వేగిరాజు సురేష్, చిక్కాల వీర్రాజు, చిక్కాల స్వరాజ్యరాణి తదితరులు పాల్గొన్నారు.